

సెప్టెంబర్ *11:*

టాంక్‌బండ్ మీద చల్లని పిల్లగాలి వీస్తోంది. సూర్యుడు తన డ్యూటీ ముగించే స్థితిలో ఉన్నాడు. వాడి ఏటవాలు కిరణాలు నీళ్ళమీద పడి మెరుస్తున్నాయి. వాతావరణం ప్రతి రోజూలానే ఉంది.

ఆమె నడుస్తోంది.

అతడు నడుస్తున్నాడు ఆమె వెనుకే.

ఆమె ఓరగా తలతిప్పి చూసి, నవ్వుకుంది. గత నెలనుంచి రోజూ సాగే తంతే ఇది. 'ఫరవాలేదు, బానే ఉంటాడు' అనుకుంది మనసులో.

అతడు ఆమెని సమీపించాడు. ఆమె గుండెవేగం హెచ్చి, నడక వేగం మందగించింది. ఆమె పక్కనే నడుస్తున్నాడతను.

'ఇంకా పలకరించడేం?' ఆలోచిస్తోంది ఆమె మనసు.

'హల్లో' అన్నాడు మందహాసం చేస్తూ.

# విషాదశృంగారం

## జే.వి.ఆర్. చౌదరి

ప్రతిగా ఆమె పెదవులు కదిలాయి. కళ్ళు వంగిపోయాయి పూర్తిగా.

'మీపేరు తెలుసుకోవచ్చా?' మాట చాలా మృదువు.

రెండు క్షణాలు తరువాత చెప్పింది మెల్లగా, రహస్యంగా— 'పార్వతి'...

'స్వీట్ నేమ్' అన్నాడు మెచ్చుకోలుగా.

ఆమె సిగ్గుగా నవ్వింది. అతను బిగ్గరగా నవ్వాడు.

ఆ తర్వాత ఇద్దరూ టాంక్‌బండ్ చివరిదాకా నడుచుకుంటూ వెళ్ళి, విడిపోయారు.

సెప్టెంబర్ *12:.....*

ఇద్దరూ 'శ్రీశ్రీ' దగ్గర కూర్చుని చాలా ఆత్మీయుల్లా మాట్లాడుకున్నారు ఓ అరగంట.

సెప్టెంబర్ *15.......*

అతనికి తెలిసిన వారికి ఒకసారి 'కామత్'లో, ఇంకొకరికి 'తాజ్'లో అతను, ఆమెతో కన్పించాడు.

సెప్టెంబర్ *20.....*

ఇద్దరూ మాట్నీచూసి, ఒకరి చేయి మరొకరు పట్టుకుని బయటికి వస్తూ కన్పించారు.

సెప్టెంబర్ *25........*

ఒకరు లేంది మరొకరులేరు అనే నిశ్చితాభిప్రాయానికొచ్చేశారిద్దరు. పగలూరాత్రి ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అతనెప్పుడో అన్నాడు ఆమెతో...

'కాలం ఆగిపోతే బావుణ్ను'.

సెప్టెంబర్ *28........*

ఆమెని అడిగాడు ఆమె తండ్రి.

'ఏమ్మా! నీ ఉద్యోగ ప్రయత్నాలెంతవరకు వచ్చాయి?' దగ్గుతెర అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.

'రోజూ కాళ్ళు, చెప్పులూ అరిగేలా తిరుగుతున్నాను. మనకేమైనా రిజర్వేషనా, రికమెండేషనా' నిష్ఠూరంగా అని బయటికి నడిచింది. ముసలాయన ముసలామె వైపు చూశాడు నిర్లిప్తంగా.

అక్టోబర్ *1........*

'ప్రేమఖైదీ' ఆరోసారి చూసి బయటికి వస్తుంటే అతనడిగాడు.

'నన్ను మీ ఇంటికి తీసుకెళ్ళవా?' అని.

'అమ్మో! మానాన్నసలే కోపిష్టి! ఇంకేమైనా ఉందా?' కళ్ళు పత్తికాయల్లా చేసి, గుండెల మీద చేతులు వేసుకొని చెప్పింది, భయంగా.

అతను చాటుగా ఆమె నడుము మడతలో నొక్కిచెప్పాడు.

'పిరికి!'

ఆమె నవ్వింది.

అతను మళ్ళీ చెప్పాడు.

'నవ్వకు'.

'ఎందుకని?' విస్మయంతో అడిగింది.

'కిందపడ్డ ముత్యాలు ఏరే ఓపిక నాకులేదు' చెప్పాడు.

అక్టోబర్ *3........*

'నాన్నా... స్కూల్ ఫీజు కట్టాలి' ఆమె చెల్లెలు చెప్పింది తండ్రితో ముసలాయన నిట్టూర్చాడు.

ఆమె అడిగింది.

'ఆఖరి తారీకెప్పుడు?'

'ఇంకా మూడు రోజులుంది'.

'అప్పటికి నేనిస్తాలే, నాన్నని అడగకు' చెప్పిందామె.

అక్టోబర్ *5......*

ఇద్దరూ టాంక్‌బండ్ మీద కూర్చున్నారు. క్రమంగా చీకటి పడసాగింది. అక్కడో లైటు ఇక్కడో లైటు వెలగసాగాయి. ఆ చీకటిలో అతను ఆమెచీర, జాకెట్టుకి మధ్యనున్న ఖాళీస్థలంలో చేయివేశాడు. మృదువుగా త్రోసివేసింది.

'ప్లీజ్' అభ్యర్థించాడు.

'ఇక్కడొద్దు' చెప్పింది.

'ఎవ్వరూ లేరు, చీకటిగా ఉంది' చెప్పాడు.

అతను రెండు చేతులూ ఆమె ముఖం చుట్టూవేసి, ఆమె క్రింది పెదవిని తన రెండు పెదవుల్తో...

అక్టోబర్ *6......*

అతను ఆమెని తన రూమ్‌కి తీసుకెళ్ళాడు. బయట సన్నగా వర్షం పడుతోంది.

అతను చెప్పాడు.

'బ్రహ్మచారి కొంప'.

ఆమె నవ్వింది.

ఇద్దరూ మంచం మీద పక్కపక్కనే కూర్చున్నారు. అతడు ఆమె నడుము ఒంపులో కితకితలు పెట్టాడు. ఆమె కిలాకిలా నవ్వుతు మంచమ్మీద ఒరిగి పోయింది. అతడూ ఆమె మీద ఒరిగి పోయాడు.

అయిదు నిముషాల తరువాత ఇద్దరి బట్టలు వాటంతట అవే వేరయ్యాయి.


అతని పెదవులు ఆమె పెదవుల కొసం వెతుక్కోసాగాయి. అతని చేతులు ఆమె ఎత్తు పల్లాల్లో నృత్యం చేయసాగాయి. ఆమె మిన్నాగులా మెలికలు తిరుగుతోంది. అతని వెచ్చని ఊపిరి ఆమెలో బడబాగ్ని రేపుతోంది.

ఆమె హిమోన్నతశిఖర సంపద మీద అతని పెదవులు దేనికోసమో వెతుక్కుంటున్నాయి. అతని మొరటుగడ్డం గుచ్చుకుని ఆమెలో కితకితలు రేపుతోంది.

అతని చేతులెక్కడెక్కడో... ఆమెలో అగ్నిపర్వతాలు బ్రద్దలౌతున్న సవ్వడి! ఊపిరిలోంచి ఆవిరొస్తోంది. అతని పళ్ళు ఆమె క్రింది పెదవిని కొరికాయి కసిగా.

ఆమె మూల్గాడి బాధగా, తీయగా, మత్తుగా!

కాలం మెల్లగా కదుల్తోంది. బయట వర్షం పెరిగింది. గాలి స్తంభించింది.



ఇద్దరూ కాలవాగుల్లా పెనవేసుకుంటున్నారు, కుమ్ముకుంటున్నారు. ధారాపాతంగా వారి శరీరాలు వర్షిస్తున్నాయి, చెమటని.

.......

ఆమె మూల్గింది, తీయగా బాధగా!

అక్టోబర్ *7......*

ఆమె చెల్లెలి స్కూల్ ఫీజు కట్టింది. తండ్రికి మందు తెచ్చింది. తల్లి శరీరానికి నేస్తంగా ఉన్న చిరుగుల చీరకితోడు ఇంకో చీర తెచ్చింది.

తండ్రి అడిగాడు.

'డబ్బెక్కడిదమ్మా!' అని.

'నిన్నే ఓ చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అడ్వాన్సు అప్లయిచేశా!' చెప్పింది.

అక్టోబర్ *15......*

'ఇది చాలా బాగుంది, తీసుకో' అతనో గొలుసు చూపించాడామెకి.

అదామెకి నచ్చలేదు.

'ఇది బావుంది, నాకు నచ్చింది' చెప్పింది.

'రాణిగారిష్టం!'

ఆమె నవ్వింది.

*నవంబర్ 1......*

'ఈ చీర బావుంది..' చెప్పాడతను.

'నాకు పట్టుచీరలు లేవు' చెప్పింది బుంగ మూతితో.

'అరెరే, అలాగా' అన్నాడు ఎంతో బాధతో.

ఆమెకి నచ్చిన మూడు చీరల్ని (పట్టు) ప్యాక్ చేయించాడు.

'నేనొక్కదాన్నే చీరలు కొనుక్కుంటే మా అమ్మ, చెల్లి బాధపడరూ?' అడిగిందతన్ని.

'అవునవును'.

ఇంకోనాలుగు వాయిల్ చీరలు ప్యాక్ చేయించాడు.

*నవంబర్ 5......*

రాత్రి ఏడుగంటలకి ఆమె అతని రూమ్‌కి వచ్చి, గంటుండి వెళ్ళిపోయింది. అలా రావటం అది ఏడోసారి.

*నవంబర్ 10.....*

ఇద్దరూ షాపింగ్‌కి వెళ్ళారు. అట్నుంచి గదికొచ్చి గంట గడిపారు.

*నవంబర్ 15.......*

అతని గదిలో ఆమె — అతని పెళ్ళిఫోటో చూసి అతన్ని నిలదీసింది. అతను తలొంచుకున్నాడు. ఆమె ఏడుస్తూ వెళ్ళిపోయింది.

*డిసెంబర్ 1.......*

ఆమె మళ్ళీ అతని రూమ్‌కొచ్చింది. అతను ఆమెకి 'సారీ' చెప్పాడు బ్రతిమిలాడాడు కాళ్ళావేళ్ళా పడ్డాడు. ఆమె కరిగిపోయింది.

*డిసెంబర్ 15.......*

ఇద్దరూ సినిమా, షాపింగ్‌కి వెళ్ళారు.

*డిసెంబర్ 31.......*

ఆ రాత్రి మొత్తం ఆమె అతన్తో ఆనందం పంచుకుంది.

*జనవరి 15.......*

ఇంట్లో అందరికి కొత్త బట్టలు తీసుకెళ్ళింది.

'ఎందుకమ్మా! అనవసరపు ఖర్చు!' ముసలి తండ్రి అన్నాడు.

'ఇంక్రిమెంటొచ్చింది నాన్నా' చెప్పింది.

తల్లి ఆనందంతో కళ్ళొత్తుకుంది.

*ఫిబ్రవరి 15.....*

అతనామెకి అబార్షన్ చేయించాడు.

*మార్చి 1......*

ఆమె అతని గదికొచ్చి చెప్పింది.

చెల్లికి సంబంధం వచ్చింది. ప్రైవేటు కంపెనీలో గుమాస్తా.

బహుశా ఖాయం కావొచ్చు!

'బెస్టాఫ్‌లక్!' అన్నాడతను మనస్ఫూర్తిగా.

గంట తరవాతామె వెళ్ళిపోయింది.

*మార్చి 15.......*

ఆమె అతన్తో చెప్పింది.

'అతనికి చెల్లి నచ్చిందట వచ్చేనెల్లో పెళ్ళి!'

'కంగ్రాట్స్' ఆమె పెదాల్ని ముద్దాడి చెప్పాడతను.

మనసులో అనుకున్నాడు 'గంతకుతగ్గ బొంత'.

గంట తరువాత ఆమె వెళ్ళిపోయింది మామూలుగా.

*ఏప్రిల్ 1......*

ఆరాత్రి ఇద్దరూ మిన్నాగుల్లా పెనవేసుకున్నారు. పొర్లారు. సమయం చూసి, అతని తల వెంట్రుకల్ని రాస్తూ చెప్పింది.

'నాకో పదివేలు కావాలి'.

అతనామెలో కొత్తకొత్త ప్రదేశాల్ని వెతుక్కుంటూ అడిగాడు... 'ఎందుకు?'

'కట్నంలోకి... డబ్బు తక్కువైందని నాన్నగారు ఒకటే కంగారు పడుతున్నారు' బాధగా చెప్పింది.

'అలాగే' అన్నాడతను.

*ఏప్రిల్ 10......*

ఆమె వచ్చి అతనికి 'శుభలేఖ' ఇచ్చి, కాసేపుండి వెళ్ళిపోయింది.

*ఏప్రిల్ 18.....*

ఆమెచెల్లి పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళికి అతనూ వెళ్ళాడు.

*ఏప్రిల్ 20......*

అతనిభార్య పండంటి కొడుకుని కని, అతని దగ్గరికి తిరిగి వచ్చింది.

*మే 1.......*

ఆమె అతను ఇద్దరూ రహస్యంగా కలుసుకున్నారు. అప్పుడప్పుడు కలుసుకోవాలని 'ప్రమాణం' చేసుకుని, మొట్టమొదటిసారి 'ముద్దు'తో విడిపోయారు.

అలా కలుసుకోవటం ఇద్దరికి 'అవసరమే' మరి!

---

# నేరస్థుడు

నేరస్థుడు హత్యారావ్ జైలు నుండి విడుదల అయ్యాడు. ఏ ఖైదీ జైలు నుంచి బైటికొచ్చినా... ఆనందంతో సంబరపడతాడు. కానీ పాపం! హత్యారావ్ మాత్రం నిరుత్సాహంగానే మెయిన్‌గేటు దాటకుండా అక్కడే నిలబడి ఉన్నాడు.

ఇంతలో జైలు సూపరింటెండెంట్ అక్కడికొచ్చి అడిగాడు హత్యారావ్‌ని

"ఏమిటి? జైలునుండి విడుదలయినా ఇంటికెళ్ళకుండా ఇక్కడే నిలబడి పోయావ్? ఆ మొహంలో ఏమాత్రం ఆనందం లేదేమిటి?"


ఆయనలా ప్రశ్నిస్తుంటే హత్యారావ్ మనసులోని బాధను ఆయనకు చెప్పాలనుకున్నాడు.

"సార్ ఈ జైలులో వున్నంతకాలం ఆకాశాన్నంటిన ధరలు గురించి ఏరోజూ ఆలోచించలేదు. కానీ! ఈ రోజు ఆలోచిస్తున్నాను. బైటికెళ్ళితే ఎలా బ్రతకాలా అని!"

అన్నింటికి భగవంతుడే వున్నాడు వెళ్ళు! అన్నాడు సూపరింటెండెంట్.

అయినా వెళ్ళలేదు హత్యారావ్.

"సార్ నేను వెళ్ళినా ఎవర్నొకర్ని మర్డర్ చేసి




వచ్చేస్తా..." చెప్పాడు హత్యారావ్.

"ఎవర్ని మర్డర్ చేసినా నీకు శిక్ష కొన్నేళ్ళు మాత్రమే. ఆ తర్వాత మళ్ళీ మామూలే" నచ్చచెప్పాడాయన హత్యారావ్‌కి.

"అయితే మిమ్మల్నే హత్యచేస్తాను. జీవితాంతం జైలులో ఉండిపోవచ్చు".

సూపరింటెండెంట్ పరిస్థితి ఆలోచించాలి మరి!

—దోమవరపు బల్తజార్.